
# 'ఒకటో నెంబర్ బెడ్'




రాం శాస్త్రికి వచ్చిన జబ్బేమిటో అత
అర్థం కాలేదనడంలో కాం
నబువూ, సందర్భమూ వున్నాయి.
అంటే, రాంశాస్త్రి మేధకుడు. పాతికే
పై మీదకొచ్చి పత్చగా కలకల్లాడే ముఖ
మీద, నల్లని పట్టుకుచ్చులాంటి గెడ్డ
తుమ్మెద రెక్కల్లాంటి మీసాలూ చో
చేసుకున్నా, దబ్బపండులాంటి అందపై
ఆ విగ్రహంలో వయస్సు తాలూకు వి
మినలు స్పష్టంగా కనిపిస్తూవున్నా, చదు
కున్న విద్యాప్రవీణకి సంబంధిం
సంస్కృత విజ్ఞానం అంతా కళ్ళ
జ్యోతుల్లాగ దేదీప్యమానంగా వెలిగిపో

వున్నా, మానసిక పరిణామం దృష్ట్యా మాత్రం, అతనింకా మాసాలు నిండని పసివాడే!

సంస్కృత కళాశాల్లో అతను అధ్యాపకుడుగా చేరి దాదాపు రెండేళ్ళు కావస్తూన్నా, ప్రధానోపాధ్యాయుడతణ్ణి ఈ రోజుకీ చంటిపాపని చూసినట్లే చూస్తాడు. తోటి అధ్యాపకులు సరేసరి. "ఏం రాం శాస్త్రీ పాలు తాగావా? ఏమిటీమధ్యన విద్దెం చేస్తున్నావుట! నువ్వు పుట్టాక ఎప్పుడేనా కాఫీ తాగావా - సినీమా చూశావా? ఎన్నాళ్ళిలా ఒక్కడివీ ఒండుకుతింటావోయ్! హాయిగా పెళ్ళి చేసుకోకూడదూ?" అంటూ రకరకాల ప్రశ్నలువేసి ఆడిస్తూంటారు. ఎవరు ఏం అన్నా "వాళ్ళు పెద్దవాళ్ళు, ఏదో మన శ్రేయస్సు కోరే చెప్తున్నారు" అనుకుంటాడు కాని, "పరాచికాలు ఆడుతున్నారు. తనని ఏడిపిస్తున్నారు కాబోలు" అనే ఆలోచనే రాదు రాం శాస్త్రికి. పూర్తిగా పద్దెనిమిదవ శతాబ్దానికి చెందిన అతని వేషం చూస్తే ఇంక విద్యార్థులకి ఆటే!

నెత్తిమీద జానెడు పిలకా, చెవులో నిత్యమల్లెపువ్వూ, చెవులకి చిన్నప్పుడు పెద్దాళ్ళు కుట్టించిన పాలకాయలూ, నొసటను వీభూతీ కుంకం, ఉతికి ఆరేసిన ముడతలుపడ్డ జుబ్బా, మడతలు వచ్చేలా

"ఉండుండి ఒళ్ళు వేడెక్కిపోవడం, నరాలన్నీ పట్లు తప్పడం, ఏ పని చేదా ౦న్నా బుద్ధి నిలకడగా ఉండకపోవడం, ఏకబద్ధకం, చిరాకూ, మధ్య మధ పరాకూ - పాపం రాంశాస్త్రికి పెద్ద జబ్బే పట్టుకొంది. పెద్ద పెద్ద, తల నెరి౦ ౦ డాక్టర్లకే అర్థంగాక నెరసిన తలలు బద్దలు కొట్టుకొంటున్న సమ య౦ ౦...అంత హఠాత్తుగా వచ్చిన జబ్బూ, ఇంకా హఠాత్తుగా మాయం గావ౦ ౦ చిత్రమే మరి!"

పోలాప్రగడ సత్యనారాయణమూర్తి

అందంగా కట్టుకున్న బి౦ గోచీ పంచె కట్టూ, చెప్పులులేని పాదాల.

ఈ రూపంలో రాంశా ప్రత్యక్షం అయే సరికి చక్కిలిగిం ౦ పెట్టినట్లు విద్యార్థులంతా ఏకనవ్వులే. ప్రవరాఖ్యు డొకాచ్చాడు ప్రవరాఖ్యుడంటు ఒకటే పక పకలు. అయితే బయట ఇ౦తగా నవ్వినా, క్లాసులో మాత్రం, రాం౦స్త్రి పాఠం చెబుతూవుంటే ఒక్కడూ కి౦౦రుమనడు. అతను పద్యాన్ని కాని, ౦్లోకాన్ని కాని శ్రావ్యంగా చదివి, చక్క౦ ౦ విడమరచి అర్థం చెబుతూవుంటే. ప౦ళ్ళ కుర్రాడికి కూడా అర్థం అవుతుంది అనే మంచి పేరుంది రాంశాస్త్రికి. అ౦౦వల్లే అతను ఎంత పూర్వకాలపు మనిషి అయినా ఆ కళాశాల్లో నెగ్గుకు రాగలుగు౦న్నాడు.

అటువంటి రాంశాస్త్రి౦ ఈ మధ్య అంటే నాలుగైదు నెలల౦౦ంచి తగని జబ్బు ఒకటి పట్టుకుంది. ఉ౦డుండి ఒళ్ళు వేడెక్కిపోవడం, నరాలన్నీ పట్లు తప్ప డం, ఏ పని చేద్దాం అన్నా ౦౦ద్ధి నిలకడగా ఉండకపోవడం, ఏకబద్ధ౦ చిరాకూ, మధ్యమధ్య పరాకూ, త౦ ఒక్కొక్క ప్పుడు దిమ్ముగా బరువు౦ వుండడం, ఆ బరువు క్రమంగా వంటిక౦తకీ పాకడం, మళ్ళీ హఠాత్తుగా ఆ బరు౦తా పోయి శరీరం దూదికంటే తేలిగ్గా౦౦రిపోవడం, అన్నం సయించకపోవడం ఒక్కొక్క ప్పుడు నాడి విపరీతంగా ౦ట్టుకోవడం, పగలూ రాత్రీ ఏదో తిక్క, ౦త్రిళ్ళు ఎంత సేపటికీ నిద్ర పట్టకపోవడం ఇలా చెప్పు కుంటూ పోతే చాలా వున్నా౦౦.

ఈ లక్షణాలన్నీ చెప్పేప౦ ఒకళ్ళిద్దరు మేష్టర్లు 'అయ్యో' అంటు సానుభూతి చూపించారు. "ఇదేదో తీ౦మైన వ్యాధి లాగే వుంది. చప్పున ఏ వైద్యమో చేయించుకో - సోమాచారి ఇచ్చే ఆ మాత్రలూ అల్లపరసం కాదు. పదిరోజులు శలవుపెట్టి ఏ జనరల్ హాస్పటల్లోనైనా చేరు" అంటూ సలహా ఇచ్చారు. శలవు కోసం ప్రధానోపాధ్యాయుణ్ణి కలుసుకున్న ప్పుడు "నిన్న మొన్నటి కుర్రాడికి, ఇదే మిటి పాపం ఇలా వచ్చింది" అంటూ తెగ మధనపడ్డాడు. అందరూ తన పట్ల ఇలా సానుభూతి కనపరిచేసరికి, రాం శాస్త్రి బెంగపెట్టుకుని భయపడసాగాడు. జనరల్ హాస్పటల్లో చేరింది లగాయతు "నాకు వచ్చిన ఈ జబ్బేవిటి? ఇది తగ్గు తుందా? నేను అసలు బతుకుతానా బత కనా?" అన్న జిజ్ఞాసే రాంశాస్త్రికి.

సరే - రాంశాస్త్రికి తెలియని ఈ జబ్బే మిటో - అతనేమైనా వైద్యశాస్త్రం చది వాడా, డాక్టర్ పరీక్షలు పేసయ్యాడా? అత నేమైనా వైద్యం చేశాడా. ఆ మార్గంలో అనుభవం గడించాడా? అందువల్ల అతనికి తెలియలేదంటే సబబూ, సందర్భం ఉంది. మరి ఈ డాక్టర్ల మాటేవిటి? మళ్ళీ ఒక్కొ క్కాళ్ళు ఎమ్. డీ. లు, ఎమ్. ఎస్. లూ పేసయ్యారే. కొందరు విదేశాలు వెళ్ళి పెద్దపెద్ద డిగ్రీలుకూడా తెచ్చుకున్నారు. ఏ రోగాన్నేనా ఇట్టే నయం చేసి పారేస్తారనే బ్రహ్మాండమైన పేరూ సంపాదించారు. అలాంటి హేమాహేమీలైన డాక్టర్లకి అంతు చిక్కకపోవడమేమిటి ఈ రోగం? ఇలాంటి జబ్బు ఇంత క్రితం ఎవరికో ఇద్దరు ముగ్గురికి వచ్చిందన్న సంగతి లీలగా జ్ఞాపకం వుండడం తప్ప, అసలిది ఏం జబ్బో, దీని పేరేమిటో, వాళ్ళెంత తలలు బద్దలు కొట్టుకున్నా నిర్ణయించలేక పోయారు. కిందా మీదా పడి తర్జన భర్జనలు చేసి చివరకి రాంశాస్త్రిని హాస్పటల్లో ఎడ్మిట్ చేసుకోడానికీ, నాలుగైదురోజులు కేసు అబ్జర్వేషనులో పెట్టడానికీ, ఈ లోపుగా డాక్టర్లంతా స్టడీచేసి ఎవరి ఫైం డింగ్స్ వాళ్ళు నోట్‌చేసి రెడీ చెయ్య డానికీ, తర్వాత అందరూ కలిసి కూచుని అసలు జబ్బేవిటో చర్చించి ఒక అ౦ ప్రాయానికి రాడానికీ నిర్ణయం చేసు కున్నారు. ఆఖరుగా రాంశాస్త్రికి స్పెషల్ వార్డులో ఆ చివరనున్న ఒకటో నెంబర్ బెడ్ ఎలాట్ చేసి, ఆ రోగిని కొంచెం ప్రత్యేకంగా కనిపెట్టి చూస్తూ ఉండవల సిందిగా డ్యూటీ నర్సు పంకజాన్ని ఆదే శించారు హాస్పటల్ అధికారులు. "ఏదో సీరియస్ కేసట. ఒకటో నెంబరు బెడ్ మీదకి వచ్చిందట" అనే గుసగుసలు క్రమక్రమంగా హాస్పటల్లో వున్న స్టాఫ్ నుంచి పేషెంట్స్‌దాకా పాకి మొత్తంమీద అందరికీ రాంశాస్త్రిపట్ల విశేషమైన ఆదర ణనీ, సానుభూతినీ సంపాదించి పెట్టాయి. దానికితోడు రాంశాస్త్రి చేసే పనులూ, అతని కుండే అలవాట్లూ, మరింత ఆసక్తికరంగా కనిపించి, ఆహ్లాదాన్నీ, ఆప్యాయతనీ కలిగించసాగాయి వాళ్ళవాళ్ళ మనస్సులలో.

హాస్పటల్లో చేరిన మర్నాడు ఇంకా తెల్లతెల్లవారక ముందే, బెడ్‌మీద చూస్తే రాంశాస్త్రి కనిపించలేదు. "పేషెంట్ ఏమయినట్టు! బెడ్‌మీద ఉన్నవాడు ఉన్నట్లే హారతి కర్పూరంలా హరించిపోయా డేవిటి? ఆ పేషెంట్ ఏడి అని హాస్పటల్ సూపరెండెంటు కరుణాకరం అడిగితే తను




ఏం చెప్పేటట్టు!' అంటూ హడలిపోతు పంకజం, శుభ్రంగా తలారా స్నానంచే శుచిగా పిండిన తడిపంచె మధ్యకి మ కట్టుకొని ఆదిత్య హృదయం చదు కుంటూ హాస్పటల్ మెట్లు ఎక్కి తాపీ వస్తూన్న రాంశాస్త్రిని చూడగానే, కోపం ఎంత కసురుకుందాం అనుకుందో నవ్వు అంతగా పలకరించింది.

"తెల్లారిపోయింది కదా అని పక్క చుట్టబెట్టేసి, అలా కిందకివెళ్ళి వేపపుల్ల విరుచుకొని దంతధావనంచేసి గొట్టం దగ్గర స్నానంచేసి చకా వచ్చాను. ఈ లోపుగా హడలిపోవ దేనికి?" అన్నాడు రాంశాస్త్రి. అసలే వైన కళ్ళని మరింత పెద్దవిచేసి పంక కేసి ఆశ్చర్యంగా చూస్తూ.

"మీరలా పక్క చుట్టబెట్ట కూడ కిందకీ వెళ్ళకూడదు. తెల్లారినా సరే రసలు మంచం దిగకూడదు."

"అదేవిటీ? పగలుకూడా మంచంపీ పడుకొని ఉండాలా? అసలు శాస్త్రాలు చెబుతున్నాయంటే...."

పక్క బెడ్‌మీద పేషెంట్ న తున్నాడు. వచ్చే నవ్వు ఆపుకొని, ఏప్రా నోటికి అడ్డం పెట్టుకుంటూ వాటర్‌బో వెళ్ళిపోయాడు. పంకజానికి కో వచ్చింది.

ఇక్కడ శాస్త్రాలు చెప్పినట్లు కా మేం చెప్పినట్లు చెయ్యాలి తెలిసిందా?" అంది. ఆమె కళ్ళ చివర కనిపించిన ఎర్రదనం, కంఠంలో వినిపించిన అధికారస్వరం గమనించి, వెంటనే "అలాగేనండి....అలాగే" అంటూ తప్పుచేసిన బడిపిల్లవాడిలాగ తలవంచుకొని తన బెడ్ దగ్గిరికి వెళ్ళిపోయాడు రాంశాస్త్రి.

తర్వాత ఎంతసేపటి దాకానో 'ఎందుకంత కఠినంగా అన్నాన' అని బాధపడింది పంకజం.

ఓం అపవిత్రఃపవిత్రోవా
సర్వావస్థాం గతోపివా
యస్మరే త్పుండరీకాక్షం
సభాహ్యాభ్యంతర శుచిః
పుండరీకాక్ష....పుండరీకాక్ష....
పుండ....

"ఏవిటా మంత్రాలు? స్పెషల్‌వార్డులో ఏమైనా తద్దినాలు పెట్టిస్తున్నారా ఏవిటి?" అంటూ గయ్‌మన్నాడు హాస్పటల్ సూపరెండెంట్ కరుణాకరం. ఆయన కంఠం వార్డు వార్డంతా ఖంగుమంటూ మారుమ్రోగింది. కరుణాకరం కోపం అందరికీ తెలుసు. అందుకే పంకజం ఒక్క పరుగుతీసింది స్పెషల్‌వార్డు వైపు.

పంకజం పరుగు అంటే నిజంగా అది పరుగుకాదు. ఒక రాజహంసి తొందరగా అడుగులు వెయ్యడం. ఒక ఒంపుసొంపుల సెలయేరు వయ్యారాలు పోవడం—విరగ బూసిన ఒక మాలతీ లత అలా అలా చిత్రంగా కదలడం-అది నిజంగా అపూర్వం-హాస్పటల్ స్టాఫ్‌కి ఎప్పుడోకాని లభించని వరం-వార్డులో పేషెంట్స్ ఎప్పుడూ చూడని మనోహర దృశ్యం.

అందుకే పేషెంట్ జబ్బలోకి సిరెంజి ఎక్కించిన ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఇంజెక్షన్ ఇవ్వడం మరిచిపోయి, స్టిల్ ఫొటోగ్రఫీలా ఉండిపోయాడు. బేసిన్‌తో నీళ్లు పట్టుకొస్తూన్న వాటర్‌బోయ్, బేసిన్ ఆ పళంగా నేలమీదకి వదిలేసి,పక్కనుంచి వెళుతూన్న డాక్టరమ్మచేత పట్టుచీర పాడైనందుకు చివాట్లు తిన్నాడు. ఆపరేషన్ థియేటర్‌లోంచి ఏదో అవాంతరం జరిగిందనుకుంటూ బయటకి వచ్చిన సర్జన్లు, ఎర్రని కత్తులతో దుర్జనుల్లా అమట్టునే నిలబడిపోయారు. పక్క వార్డులోంచి మళ్లీ ఈ అవకాశం రాదంటూ పరుగు పరుగున వచ్చారు కొందరు మగవాళ్లు, పరిగెడుతూన్న జనాన్ని చూసి 'పరిగెడుతున్నారేం? 'హాస్పటల్ కాని అంటుకోలేదు కదా! అంటూ కొంతమంది పేషెంట్లు బెడ్స్ మీంచి గాభరాగా లేచి కూర్చున్నారు. తన వెనక హాస్పటల్ హాస్పటల్ అంతాఇలా తల క్రిందులై పోతుందన్న సంగతినేం గమనించకుండా,గబగబా పంకజం ఒకటో నెంబరు బెడ్ దగ్గిరికి పరిగెట్టింది.

బెడ్‌పక్క నేలమీద అంగవస్త్రం వేసి, దానిమీద మఠం వేసుకుని కూర్చుని, ఎదురుగుండా పంచపాత్రలో ఉన్న నీళ్ళని ఉద్ధరిణి ద్వారా పురిషెడులోంచి గొంతులోకి రవణాచేస్తూ 'ఓం..కేశవాయస్వాహా.. నారాయణాయ స్వాహా....' అంటున్నాడు రాంశాస్త్రి.

"కేశవా లేదు, నారాయణా లేదు, ఆపండి" అంది పంకజం. పూర్వం మహర్షుల తపస్సుల్నీ భగ్నం చెయ్యడం కోసం రంభాది అప్సరసల్ని దేవేంద్రుడు ఏర్పాటుచేసినట్లు, తనలాంటి ఆయతాగ్నులైన రోగుల సంధ్యావందనాన్ని పాడు


చెయ్యడంకోసం అందమైన నర ల్ని హాస్పిటల్‌వారు సిద్ధంచేసి ఉంటా న్న అనుమానం చటుక్కున కలిగింది రాం శాస్త్రికి. అందుకే ఆపకుండా, క కం మరింత హెచ్చించి. 'మాధవా, గో వా, విష్ణూ....' అంటూ సంధ్యావం నం సాగించబోయాడు.

చుట్టూ సంధ్యావందనం తాలూకు ళ్ళ తడీ చీదరా, ఆపైన ఎవరికి ఏ పనీ ణ క్కుండా ఉదాత్త అనుదాత్త స్వరిత తో రాంశాస్త్రి చేస్తున్న సంధ్యావం ం. పంకజం ఓర్పు నశించింది. ఇంక రికే చూస్తూ ఉండలేకపోయింది. ఉద్ధరి తో నీళ్ల తీసుకోబోతున్న రాంశాస్త్రి ణం చేతిని, తటాలున పట్టుకుంది 'అం డి' అంటూ.

ఆమె చెయ్యి తగిలేసరికి రాంశా స్త్రికి ఒళ్ళంతా ఒక్కమారు ఝల్లుమంది. ిలు వెళ్ళా కంపించిపోయి కళవళపడిపోయ డు. ఇంక అతనికి నోటివెంట మాట రా దు. సంధ్యావందనం నడవాలేదు. కికు రు మనకుండా లేచివెళ్ళి బెడ్ మీదకూచున్నా డు.

అలాంటి సంచలనం పంకజంలో మా కలిగింది. తొందరపడి అతని చెయ్యి ట్టు కొన్నందుకు సిగ్గు పడింది. తప్పు సిన దానిలా తడబడుతూన్న అడుగు తో వెనక్కి వచ్చేసింది. "అయ్యో! ఆ ఒ బో నెంబరు పేషెంటుకి పట్టిన పాటి అ ృష్ట మైనా మనకి పట్టలేకపోయిందే—పం జం లాంటి అందగత్తె చెయ్యిమాట లా ఉంచి, గోరయినా మనకి ఇంతవరకూ గ ల్లేదు. అధమం ఆమె గాలి అయినా ోక లేదు. ప్చ్, ఇంతకీ ఎవరి అదృష్టం ె రికి వస్తుందీ" అనుకుంటూ ఎవరి పన్ల ్లకి వాళ్ళు వెళ్ళిపోయారు పెద్ద పెద్ద ఎమ్. డీ. లూ ఎమ్. ఎస్. లూను.

బెడ్ మీదకి వెళ్ళి కూచున్నా న్న మాటేకాని రాంశాస్త్రికి ఏం స్థిమితం ు. ఒళ్ళంతా ముచ్చెమటలూ పోయసాగ ు. గుండె వేగంగా కొట్టుకోసాగింది. న్న ట్టుండి శరీరం వేడెక్కిపోయింది. ల నలా కాగిపోతోంది. ఆవిర్లు వస్తా వి. మంట....వళ్ళంతా మంట....అయ్యో గ




వంతుడా.... తన వ్యాధి ముదురుతోంది కాబోలు! రాంశాస్త్రికి అధైర్యం తోచింది.

"చేతులు మంట! కాళ్లు మంట! కడుపులో మంట - ఒళ్ళంతా తెగమండి పోతోంది....నాకేవిటి దారి? డాక్టరుగారూ- ఓ డాక్టరుగారూ!" అంటూ హాస్పటల్ అంతా మారుమ్రోగేలా కేకలు మొదలె ట్టాడు రాంశాస్త్రి.

పంకజం ఈ మారు పరుగెట్టుకుంటూ రాలేదు రాంశాస్త్రి దగ్గిరికి. వరండా ఆ చివర నిలబడే గట్టిగా అడిగింది "ఏం కావాలి?....గంట గంటకీ అలా అరుస్తే ఎలా?" అని.

"గంటేవిటి మంట అంటూంటే - మంట....మం....ట...... వినిపించడం లేదూ? నీకు చెవుడుకూడా నేమిటి ఖర్మ" అని విసుక్కుంటూ సంజ్ఞలు చేస్తూ మరీ చెప్పాడు రాంశాస్త్రి.

అతని అభినయం చూస్తే నవ్వు వచ్చింది పంకజానికి. "మంచి ఆకారానికి తోడు భరత నాట్యంకూడా వచ్చునే మీకు" అంది ఓ పేషెంట్‌కి టెంపరేచరు చూస్తూ.

"ఆ .... భరతనాట్యం లాగే ఉంది. కబుర్లతో కాలక్షేపం చెయ్యక చప్పున డాక్టర్ని పిలు" అన్నాడు గట్టిగా.

మరో పేషెంట్‌కి మందు ఇస్తూ "పిలవక్కర్లేదు. ఆయనే వస్తారు. వేళ యింది. కాస్సేపు ఆగండి" అంది పంకజం.

"నేను ఆగినా ఈ ప్రాణం ఆగేలా లేదు" అన్నాడు రాంశాస్త్రి కంఠం హెచ్చిస్తూ.

"మరేం ఫరవాలేదు" నవ్వుతూ అంది పంకజం.

రాంశాస్త్రికి ఒళ్ళు మండుకొచ్చింది. "ఫరవాలేదూ? అనుభవించే వాడిని నేనయితే మధ్యన నీ భరోసా ఏవిటినాకూ? అమ్మో తలబరువు...బరువెక్కిపోతోంది"

"తల బరువా? ఒళ్లు మంట ఏమైందీ! అది తగ్గిందా?"

"ఇదిగో నువ్వు నన్ను అట్టే విసిగించకు. నా బాధేదో నేను పడతాను. నీ పని చూసుకో. తలబరువు మొర్రో అంటూంటే ఒళ్లు మంట తగ్గిందా అంటావేమిటి అర్థం లేకుండాను....?"

"అది కాదండీ ఈ బాధ వచ్చాక ఆ బాధ తగ్గిందా లేక రెండు బాధలూ...."

"రెండేవిటి లక్ష బాధలున్నాయి. అసలున్నవే బాధలు" అంటూ అరిచాడు రాంశాస్త్రి.

ఒక పేషెంట్ ఛార్ట్ మీద రీడింగ్ నోట్ చేస్తూ పంకజం గట్టిగా "అది సరే...."అంటూ ఏదో చెప్పబోయింది.

"ఏమిటా వార్డులో గొడవ? ట్రంక్ కాల్‌లో అరిచినట్లు నువ్వీ మూల మంచీ ఆయన ఆ మూల నుంచీ ఏవిటా అరు




పులు?'' అంటూ కస్సుమన్నాడు అప్పుడే రౌండ్సుకి వచ్చిన డాక్టర్ ముకుందం.

పంకజం ముఖం చిన్నబుచ్చుకుంది

రాంశాస్త్రి కూడా నొచ్చుకున్నాడు ''అయ్యో నా మూలంగా పాపం అమ్మాయి మాటపడిందే?'' అని.

ముకుందం అందించిన ధర్మామీటర్ చేత్తో పట్టుకుని ''ఏమండీ ఈ జ్వరం కొలిచే గొట్టాల్ని ఒక్కొక్క రోగికి ఒక్కొక్కటి చొప్పున కొంటారా ప్రభుత్వం వారు?'' అన్నాడు రాంశాస్త్రి అమాయకంగా.

''ఉహూ.... ఒకటే అందరికీ ఉపయోగిస్తారు.''

''ఏమిటీ? ఒకరి నోట్లోంచి తీసి ఇంకొకరి నోట్లో ఉంచుతారా?.... హరి. హరీ.... అంతా ఎంగిలి మంగలం.... ఛీ. ఛీ...ఛీ...'' అసహ్యించుకున్నాడు రాంశాస్త్రి.

''మీరు ముందా ధర్మామీటర్ నోట్లో పెట్టుకోండి మాట్లాడక'' అంటూ అరిచాడు ముకుందం.

''ఇది ఎందుకు? పోనీ చెయ్యి చూడకూడదూ మా సోమాచారిలాగ? చేతిలో వాతం ఉందో లేదో తేలి పోతోంది.''

''మీరు ముందు ఆ అనండి'' గట్టిగా అన్నాడు ముకుందం. ఇంక తప్పదురా భగవంతుడా అనుకుంటూ ధర్మామీటర్ నోట్లో పెట్టుకున్నాడు రాంశాస్త్రి. పెట్టుకొని ''ఏమండీ డాక్టరుగారూ? నాకు వచ్చిన ఈ జబ్బేమిటీ?'' అని అడిగాడు.

''ఉష్... మాట్లాడకండి'' అన్నాడు ముకుందం.

''నే నెన్నాళ్లుండాలి ఈ ఆసుపత్రిలో?''

''మాట్లాడవద్దంటూంటే....''

''నా కసలీ జబ్బు తగ్గుతుందా? నేను బతుకుతానా?''

''నోట్లో ధర్మామీటరుండగా మాట్లాడకూడదు'' అంటూ ఛార్ట్‌మీద టెంపరేచర్ నోట్‌చేసి, రాంశాస్త్రి అడిగిన ప్రశ్నలకి వేటికీ సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయాడు డాక్టర్ ముకుందం.

రాంశాస్త్రికి ఒళ్ళు మండుకొచ్చింది. ఒక్కళ్ళూ తను అడిగినదానికి సమాధానం చెప్పరు. లే-కూచో-పడుకో-అటు తిరుగు ఇటు తిరుగు - నాలిక జాపు అంటూ తనని నానాహింసలూ పెట్టేవాళ్లేగానీ ''నాయనా నీ బాధ ఏమిటి? ఏం కంగారుపడకు తగ్గిపోతుంది'' అంటూ అనునయంగా ఒక్కమాట, ఒక్కటంటే ఒక్కమాట అనేవాళ్లు లేరు. నేరకపోయి ఈ నరకంలోకి వచ్చి పడ్డానురా దేవుడా అనుకుంటూ ఏకమధనపడుతూన్న రాంశాస్త్రికి ''ఏమండీ మందు తీసుకుంటారా?'' అన్న పంకజం పలకరింపు, మండిపడుతూన్న హృదయం మీద పన్నీటిజల్లులా చల్లగా వినిపించింది.

''అవునుగానీ నీ పేరేమిటి?'' అన్నాడు రాంశాస్త్రి. తను డ్యూటీలో చేరాక ఈ రెండు మూడేళ్ళనుంచీ అంతా సిస్టర్... సిస్టర్ అని పిలవడమేకాని, ఎవరూ తన పేరు అడగలేదు. అందుకే ఆ ప్రశ్న చిత్రంగా వినిపించింది పంకజానికి. మనస్సంతా కాస్సేపు సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయింది. కొంచెం సేపటికి స్థిమితపడి ''పంకజం'' అని చెప్పింది మెల్లిగా.

''పంకజం....చాలా మంచి పేరు'' అన్నాడు రాంశాస్త్రి తను అమరకోశంలో చదువుకొన్న తామరపువ్వుకి ఉన్న రకరకాలైన పేర్లన్నీ జ్ఞాపకం తెచ్చుకుంటూ. అతనామాట అనగానే సిగ్గుతో పంకజం బుగ్గలు రెండూ ఎర్రబడ్డాయి.

''అవునుగాని పంకజం...''

''అతనలా తనని పేరు పెట్టి పిలిచేసరికి పంకజం ఒళ్ళంతా ఒక్కసారిగ గగుర్పొడిచింది.

''ఎంతమందిని అడిగినా సరిగ్గా సమాధానం చెప్పడం లేదు. నాకు వచ్చిన ఈ జబ్బేమిటి? నే నెన్నాళ్లుండాలి ఇక్కడ? ఈ వ్యాధి తగ్గి నేనసలు బతుకుతానా-నువ్వైనా చెబుదూ కాస్త'' అంటూ ప్రాధేయపూర్వకంగా అడిగాడు రాంశాస్త్రి.

అతణ్ణి చూస్తే పంకజానికి జాలేసింది. ''పెద్ద పెద్ద డాక్టర్లే ఇంకా ఈ వ్యాధి ఏదో తెలియక, చర్చలూ ఆలోచనలు తెమలక, తలలు బద్దలు కొట్టుకుంటూంటే, తనేం చెప్పగలదు?'' ''మీరేం అధైర్య పడకండి తగ్గిపోతుంది. అసలు మీరా ఆలోచనేం పెట్టుకోకుండా కాస్సేపు కళ్లు మూసుకు పడుకోండి. తర్వాత చెప్తాను, మీ ప్రశ్నల కన్నింటికీ సమాధానాలు. ఏం?'' అంటూ మాటలతో బుజ్జగించి గుండెలదాకా దుప్పటీ కప్పి వెళ్ళిపోయింది పంకజం. ఆమె వెళ్ళిన దిక్కే చూస్తూ కాస్సేపటికి పసివాడిలా నిద్దరపోయాడు రాంశాస్త్రి.


నిద్దట్లో ఎన్నో కలలు.

ఒక డాక్టరైతే పరాకుగా వున్న తనకి

చటుక్కున ఇంజక్షన్ చేసి వెళ్ళి యాడు "ఓరి యములాడా! ఎంత పో పొడి చావయ్యా ఉన్నట్టుండి" అంటు తన ఆక్రోశాన్నేం వినిపించుకోకుండ

మరో డాక్టరు లేడీ డాక్టరు కలిసి వచ్చి, తన గుండెల మీద స్టె స్కోపు పెట్టి, గట్టిగా లోపలికి గాలి పీ కోమని చెప్పి, ఇంకా మట్టువి లేడీ క్టరుతో కబుర్లలో పడ్డారు. ఒకటే కబుర్లూ నవ్వులూ. స్టెతోస్కోపు తన గు డెలమీద బరువుగా ఆ మట్టునే వుండి యింది. గాలి పీల్చుకున్న తను, అలా తసేపు ఉండిపోవాలో, గాలి ఇంక వ లవచ్చో వదలకూడదో తెలియదు. ఎ సేపు ఇలా ఉగ్గబట్టుకుని ఉండడం చివరకి తెగించి అడిగేశాడు. "అయ్యా ఇ క నేను గాలి వదలవచ్చా?" అని - ఆ క్టరూ, డాక్టరమ్మా ఉలిక్కిపడి....ఆ అంటూ కంగారుగా వెళ్ళిపోయారు.

ఒక పెద్దమనిషైతే వచ్చి త పక్క-ఎముకలమీద వేళ్లు పెట్టి డోలు యించి నట్లు వాయించాడు. మరో కళ్ళ డాయన వేళ్ళతో డొక్కల్లో పొడిచేడ మరో క్షురకుంక వచ్చి రక్తం వంట్లో ఉందో లేదో అని చచ్చేలా వేళ్ళ రగోళ్లు నొక్కేశాడు. ఒకడు కనురెప్ప లాగితే మరొకడు నాలిక పీకాడు. చిత్ర హింసలు నేను భరించలేను భగవాన్ అనుకుంటున్న సమయం ఒక ప్రొఫెసరుట ఎవరో నలుగు దుగురు విద్యార్థుల్ని వెంట పెట్టుకుని వచ్చి. వంతలో గొడ్డుని పరీక్షించినట్లు రీక్షించి అటు దొర్లు - ఇటు తిరుగు - కొ దగ్గు- నోరు తెరు - చెయ్యి జాపు" అ టూ తన చేత సర్కస్ ఫీట్లు చేయించాడు. చివరకి ఆ విద్యార్థులు నలుగురూ కలి తనకి గుండె జబ్బు, మానసికరోగం, ఊపిరి తిత్తుల వ్యాధి, జీర్ణకోశంలో రుగ్మతా అన్నీ ఉన్నాయని నిర్ధారణ మరీ చక్కా పోయారు. తనకి గుండె గినంత పని అయింది. అవన్నీ కల ఏదో తీవ్రవ్యాధి ఉంది తనకి - ఎవ్వరీ వదల కుండా ఈ వచ్చిన అందర్నీ డిగాడు




తను "నాకు వచ్చిన వ్యాధి ఏమిటి? ఎన్నాళ్ళీ ఆసుపత్రిలో వుండాలి? అసలు నేను బతుకుతానా బతకనా?" అంటూ. ఒక్కరూ ఒక్కదానికీ సమాధానం చెప్ప లేదు. ఇంక తనకి సహనం హద్దులు దాటింది.

"ఇంకెవరూ నన్ను పరీక్షించడానికి రాకండి - పొండి - మీ ప్రశ్నలకి నేనింక చచ్చినా సమాధానాలు చెప్పను. నేనేం వెఱ్ఱి వెంగళాయిని అనుకుంటున్నారేవిటి? ఈ ఊరికి ఆఊరు ఎంతో ఆ ఊరికి ఈ ఊరూ అంతే - ఆ..అంతే."

అంటూ గట్టిగా పలవరిస్తున్న రాంశాస్త్రిని తట్టి లేపుతూ "ఏమిటలా పలవరిస్తున్నారు!" అంది పంకజం. రాంశాస్త్రి కళ్ళు నులుపుకొని లేచి కూచున్నాడు. దేవలోకంలోంచి దిగివచ్చిన దేవకన్యలా తెల్లని గౌనూ, నెత్తిమీద తెల్లని హుడ్, పిక్కల దాకా తెల్లని సాక్సు వేసుకొని నవ్వుతూ నిలబడింది పంకజం.

"ఏవిటి ఇదంతా కలా? ఇది పగలా రాత్రా ఇప్పుడెంతైంది?" అన్నాడు రాంశాస్త్రి.

"మీరు పగటి కలలు కంటున్నారు కానీ-ఇదిగో ఇటు చూడండి. ఈయన డాక్టర్ సుధాకరంగారని మద్రాసునుంచి ప్రత్యేకం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలడగ డానికి వచ్చారట - హాస్పిటల్ సూపరెండెంటు కరుణాకరంగారు నన్ను పిలిచి మిమ్మల్ని ఈయనకి పరిచయం చెయ్య మన్నారు. ఈయనేవో కొన్ని ప్రశ్నలు మిమ్మల్ని అడుగుతారుట. సమాధానాలు చెప్తూ ఉండండి. నేను ఇంతల్లోకి మీకు బ్రెడ్ మిల్కూ పట్టుకొస్తాను" అంటూ పంకజం వెళ్ళిపోయింది.

"వచ్చినవాళ్ళు చాలక మళ్ళీ నువ్వొక డివా నాయనా?...ప్రశ్నలు అడుగుతావా.. ఏం - రాంశాస్త్రి ఒట్టి పిచ్చివాడిలా కని పిస్తున్నాడేవిటి మీ ప్రాణానికి? నువ్వు అడిగినదానికి నేను సమాధానాలు చెప్పాలా? నా ప్రశ్నలకి నువ్వు జవాబులు చెప్పక్క్లేదూ" అని మనసులో అనుకుంటూ డాక్టర్ సుధాకరంకేసి పుల్లూపుల్లా కూర్చు న్నాడు రాంశాస్త్రి.

నోట్‌బుక్కూ పెన్నూ రెడీగా చేత్తో పట్టుకుని "ఊ....నేనడిగే ప్రశ్నలకి సమా ధానం చెప్పండి. ఒకటి మీ పేరు" అన్నాడు సుధాకరం.

రాంశాస్త్రి ఏం మాట్లాడలేదు.

"రెండు-మీ వయస్సు? మూడు_మీకు ఎప్పటినుంచి ఈ జబ్బు వచ్చింది?"

పెదిమలు బిగించుకుని మరీ కూచు న్నాడు రాంశాస్త్రి.

"నాలుగు....అదేవిటి మీరు దేనికీ సమాధానం చెప్పకుండా మౌనంగా

కూర్చున్నారు! నా ప్రశ్నలు మీకు వినిపిస్తున్నాయా? మీకు చెవుడు లేదు గదా!

"ఆ....అదొక్కటే తరువాయి."

"అరే....మరి వినిపిస్తూంటే సమాధానం చెప్పరేం?"

"నేను చెప్పనంతే."

"ఏం?"

"అది అంతే_మీరంతా అదొక తరహా మనుష్యులు. మీ ప్రశ్నలకి మేం జవాబులు చెప్పాలికాని మేం అడిగేవాటికి మీరు చెప్పరు."

"ఓ...అదా మీ కోపం..చంపేశారు. ఊ...అయితే ముందు మీరే అడగండి.

"అనక మాట తప్పరుగా?"

"ఎందుకు?"

"మరి అడగనా?"

"ఊ..."

"అయితే చెప్పండి. నాకు వచ్చిన ఈ జబ్బేవిటి!"

"ఇంకా దానికి పేరు పెట్టలేదు, ఫలానా అని అంతుచిక్కలేదు ఎవరికీ ఇంత వరకూ."

"చూశారా మాటతప్పుతున్నారు. పోనీ ఈ రెండో ప్రశ్నకి సమాధానం చెప్పండి. నేను ఎన్నాళ్లుండాలి ఈ ఆసుపత్రిలో."

"అది నా కెలా తెలుస్తుంది?"

"పోండి...మీకు అనృత దోషం వస్తుంది."

"నిజం_నా మాట నమ్మండి_ నాకు తెలియదు."

"సరే — ఆఖరి ప్రశ్న. దీనికైనా జవాబు చెప్పండి. నాకీ వ్యాధి తగ్గి నేను బతుకుతానా?"

"తప్పకుండా."

"ఏ...వి...టి?"

"అ...అటు సూర్యు డిటు ఉదయించినా సప్త సముద్రాలు ఇంకిపోయినా, మేరువు తలక్రిందులైనా మీరు బ్రతుకుతారు...బతికే తీరుతారు."

"ఆహా...ఎంత చల్లని వార్త చెవిని వేసారండీ...వైద్యశాస్త్రం మీ రెక్కడ చదివారోకాని అసలు డాక్టరు అంటే మీరు, తక్కిన డాక్టర్లేం డాక్టర్లండీ."

"చంపేశారు. డాక్టర్ సుధాకరం అంటే మీరు నన్ను నిజంగా డాక్టరు అనుకున్నారేవిటి కొంపదీసి! నా డాక్టరు డిగ్రీ వైద్యరీత్యా వచ్చింది కాదు, రీసెర్చివల్ల వచ్చింది.'

"ఏవిటీ! మీరు డాక్టరు కాదూ?"

"ఉహుఁ! నేనొక మందుల కంపెనీకి సంబంధించిన స్టేటిస్టిక్స్ ఎక్స్‌పర్ట్‌ని. అంటే, రకరకాల అంకెల జాబితాలని సేకరించి వాటి సహాయంతో కొన్ని నిర్ణయాలకి వచ్చే గణాంక శాస్త్రజ్ఞుణ్ణి అన్న మాట."

"మరయితే మహామహా డాక్టర్లే తేల్చి చెప్పలేకుండా వున్న సంగతి, 'నువ్వు తప్పకుండా బతికే తీరుతావు' అని ఒక్క క్షణంలో ఘంటాపథంగా ఎలా చెప్పావయ్యా నువ్వూ" అంటూ ఆశ్చర్యంగా చూశాడు రాంశాస్త్రి.


"అదా! అది చాలా సింపుల్. ఈ మధ్య ఈ కొత్తజబ్బు ఏదో దేశవ్యాప్తంగా పాకుతోందని తెలిసి, మా కంపెనీవాళ్ళు దీనికో కొత్తమందు కనిపెట్టి కోట్లు సంపాంచాలనే ఉద్దేశంతో, అన్ని జనరల్ది హాస్పటల్స్‌కీ వెళ్ళి వివరాలు సేకరించి


# ఆంగ్లేయబోధిని

గ్రంథకర్త: విద్వాన్ A సుబ్బరాయగుప్త M.A, B.OL, B.Ed.
**(Retired Lecturer and Research Scholar)**

ఈ పుస్తకము పిన్నలకు పెద్దలకు, ఆంగ్లములో అక్షరాభ్యాసము రానివారు కూడా మా ఆంగ్లేయబోధిని సహాయంతో అందరూ 60 దినములలో నేర్చుకోవచ్చును. మా ఆంగ్లేయబోధిని బాలబాలికలకు చాలా సహాయపడు మిత్రుడు. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషునకు ఉచ్చారణ Pronounciation పలుకుటకు తెలుగులో వ్రాయబడి యున్నది. ఇదికాక మా ఆంగ్లేయ బోధినిలో ఇంగ్లీషునకు తెలుగు గ్రామరు వ్యాసము (Essay Writing), ఉత్తరములు వ్రాయుట (Letter Writing), సామెతలు (Proverbs), కథలు (Stories) మున్నగు విషయములు చక్కగా సులభశైలిలో వ్రాయబడియున్నవి.

సుమారు 600 పేజీలు గల పుస్తకము వెల: రూ. 7-50.
పోస్టేజి అదనము.
వలయువారు: బాల సరస్వతీ బుక్ డిపో,
[విద్యావిషయక ప్రచారకులు]
6, సుంకురామ శెట్టి వీధి, మద్రాస్-1. [ఫోను నెం: 29868]




రమ్మని నన్ను పంపారు. కా రునుంచి కన్యాకుమారిదాకా వున్న ఖ్యమైన హాస్పటల్స్ అన్నీ చూసివస్తున్నా ఎక్కడ చూసినా ఈ జబ్బు వచ్చినవారిః నూటికి డభై ఏఅయిదుమంది ఏం అ న్నారో కావి. మిగిలిన పాతికమందీ మాత్రం క్షుభంగా తగ్గి హాయిగా జీ తయాత్ర సాగిస్తున్నారు. అంటే నలభై ందికి ఈ వ్యాధి సోకితే పదిమందికి గ్యారంటీగా నయం అవుతోంది. ఆ లెఖని స్తే ఈ హాస్పటల్లో ఈ జబ్బు వ నవారిలో మీరు నాలుగవవారుట. తక్కి ముగ్గురికీ పాపం తగ్గకుండానే వెళ్ళి యారట. అందువల్ల మా గణాంకశాస్త్రం లెఖ్ఖల ప్రకారం మీకు తగ్గే తీరాలి. గ్గకపోతే మా శాస్త్రం ఏమయ్యేటట్టు - డియన్ స్టాటిస్టిక్స్ పరువు ఏమయేట అందువల్ల....''

సుధాకరం వాక్యం ఇం పూర్తి కానేలేదు "ఏవిటీ? నీ లెఖ్క ప్రకారం నేను బతుకుతానా? నా ఆరో ం కారణంగా కాదన్నమాట....ఇంకో - క్షణం ఇక్కడ నిలబడ్డావంటే జాగ్ర ...ఊ... వెళ్తావా లేదా?'' అంటూ ప్ర యరుద్రుడిలా లేచాడు రాంశాస్త్రి.

పడుతూ లేస్తూపారిపోతూని సుధాకరంవి చూసి ఏమైందంటూ వచ్చింది పంకజం రాంశాస్త్రి దగ్గిరికి. జరి ది చెప్పి రాంశాస్త్రి నవ్వా, పంకజం నవ్వా ఒకటే నవ్వులు.

హాస్పటల్ సూపరెండెంట్ కరుణాకరం, ముకుందం, సుందరం టి సీనియర్ డాక్టర్లూ, మెడికల్ కాలే గో పేథాలజీ ప్రొఫెసరుగా పనిచేస్తూన డాక్టరు రావు, ఒకళ్ళిద్దరు ఎమ్. డీ. ల వీళ్ళంతా రాంశాస్త్రికి వచ్చిన జబ్బేదో ఇ తేల్చుకోనేలేదు. చర్చలు ఇంకా గుతూనే వున్నాయి. "మీ ఆసుపత్రికో దణ్ణం" అంటూ హాస్పటల్ వదిలి వెళ్ళిపోయాడు రాంశాస్త్రి. "స్పెసిమన్‌గా నువ్వు వుండకపోతే మా శ్రమంతా వృధా అయిపోతుందోయ్. నువ్వు లేకపోతే మేం ఎవరిమీద ఎక్స్‌పెర్మెంట్స్ చేసేటట్టు?'' అంటూన్న వాళ్ళ అభ్యర్ధనల్ని ఏం ఖాతరు చెయ్యకుండా రాంశాస్త్రి ఎందుకు వెళ్ళిపోయాడో వాళ్ళ కర్థం కాలేదు. "పాపం ఇంత తగ్గదని నిరాశచేసుకుని వెళ్ళిపోయాడు కాబోలు రాంశాస్త్రి'' అని జాలిపడిన హాస్పటల్ స్టాఫ్‌కి, పంకజం తన ఉద్యోగానికి హఠాత్తుగా ఎందుకు రాజీనామా చేసిందో అర్థం కాలేదు. అలాగే, పదిరోజులు మెడికల్ లీవు పెట్టిన రాంశాస్త్రి అయిదురోజులు కేన్సిల్ చేసుకుని మధ్యలోనే వచ్చి డ్యూటీలో ఎందుకు చేరుతున్నాడో ప్రధానోపాధ్యాయుడికీ అర్థం కాలేదు. "ఎలా ఉందయ్యా ఇప్పుడు నీ వంట్లో'' అన్న ప్రధానోపాధ్యాయుడి ప్రశ్నకి సిగ్గుపడుతూ "ఫోండి మేష్టారూ-మీరు మరీనూ'' అని రాంశాస్త్రి ముసిముసి నవ్వులు నవ్వినప్పుడూ అర్థం కాలేదు ఎవరికీ.

అయితే హాస్పటల్‌లో ఒకటి రెండు రోజులు ఒకటో నెంబరు బెడ్‌మీద పడుకున్న రాంశాస్త్రి, ఒకరోజున, తను కొత్తగా కొనుక్కున్న డబుల్ కాట్ మీదకి, ఖరీదైన ఒకటో నెంబరు బెడ్‌ని షాపులో పంకజంతో కలిసి బేరం ఆడుకొంటూండగా చూసిన ఒకరిద్దరు అధ్యాపకులికి మాత్రం ఏదో లీలగా అర్థం అయినట్లనిపించింది. అంతవరకూ అర్థం కాకుండా ప్రశ్నార్థకంగా మిగిలిపోయిన రాంశాస్త్రీ, అతనికి వచ్చిన అనారోగ్యం, ఒకటో నెంబరు బెడ్ వైద్యం, కథా, కమామీషూ, వగైరా వగైరా అంతా.

అందుకే ఆ మిత్రబృందం ఇవ్వాళ్టికీ సరదాగా అప్పుడప్పుడు అంటూ వుంటుంది రాంశాస్త్రి వినేలాగ "మన రాంశాస్త్రికి వచ్చిన ఆ అపూర్వమైన వ్యాధి పెద్దపెద్ద డాక్టర్లకి అంతుచిక్కలేదు కాని, పంకజానికి అర్థం అయింది. ఆమె ఆదుకుంది కనకే మనవాడి ఆరోగ్యం ఇలా కుదుటబడింది. ఇంతకీ మన రాంశాస్త్రికి వచ్చిన జబ్బేవిటో తెల్సా. ఒకటో నెంబర్ బెడ్!... ఏం?.... అంతే కదూ రాంశాస్త్రీ?'' అని.

ఎవరు ఏం అన్నా, రాంశాస్త్రిది ఒకే ఒక సమాధానం-అప్పటికీ ఇప్పటికీ-చిన్న చిరునవ్వు.

★★★